ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -98 పేజీలు - 08 వెల - 06/-

శనివారం 19 జులై 2025




## రెండ్రోజుల్లో అమరావతి
# గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

- సీఎం చంద్రబాబు ప్రకటన
- అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు



**అమరావతి,జూలై 18(రిపబ్లిక్ న్యూస్) :**హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మిగతాది 2లో...

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

- : రాష్ట్రానికి ఏం కావాలో పార్లమెంటు ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి
- : టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన
- పార్లమెంటు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీలకు నిర్దేశం



**అమరావతి,జూలై 18(రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు హాజరయ్యారు. మిగతాది 2లో...

## ఉప్పాడ తీరప్రాంత
# కోతకు పరిష్కారం

- కేంద్రం సానుకూలంగా
- ఉందని పవన్ ఆశాభావం
- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




## రాయలసీమ లిఫ్టు చంద్రబాబు
# రద్దు చేసుకోవాల్సిందే



- మరో పదేళ్లు మాదే అధికారం
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జూలై 18(రిపబ్లిక్ న్యూస్)**పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు.మిగతా2లో...మిగతాది 2లో...




## ఇండియా కూటమికి
# ఆప్ గుడ్ బై

విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ..

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూలై 18(రిపబ్లిక్ న్యూస్) :**గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసం దర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. మిగతాది 2లో...

# మిథున్‌రెడ్డికి సుప్రీం ఝలక్

- హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ
- లొంగిపోవడానికి వారం గడువిచ్చేందుకూ కోర్టు విముఖత
- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- మద్యం కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్ర






# మమత సర్కార్‌లో ఆడకూతుళ్లపై అక్కృత్యాలు..

-నిప్పులు చెరిగిన మోదీ



**దుర్గాపూర్:జూలై 18(రిపబ్లిక్ న్యూస్)**
పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికార టీఎంసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా, మాటి, మనుష్' అంటూ ఒక పార్టీ మాట్లాడుతుంటుందని, కానీ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు ఆవేదన, ఆక్రోశం కలిగిస్తున్నాయని అన్నారు. దుర్గాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, మహిళా వైద్యురాలి హత్యాచారంతో ప్రమేయమున్న నిందితులను టీఎంసీ నేతలు రక్షణ కల్పిస్తున్నారని ఆ ర్జీ కర్

# రెండ్రోజుల్లో అమరావతి
# గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్**

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు.

ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది.

అలాగే కేఎస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్ధ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్ధ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్దతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోదీ చేసిన మంచి పనులను సభలో ప్రస్తావించాలి**

"పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు.

పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్ల వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి**

"ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి... రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు




సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి.

అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు.

**ప్రజలతో మరింత మమేకమవ్వండి**

"రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు... పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు.

యోగాంధ్ర వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి" అని అన్నారు.

**క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సివస్తోంది**

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. "జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్, సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేశ్ నాకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టం కొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి" అని ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను కూడా ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

# రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం
### కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం

**అమరావతి,జులై 18(రిపబ్లిక్ న్యూస్) :** పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు.

"గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

"ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

## మిథున్‌రెడ్డికి సుప్రీం ఝలక్
### హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ

**న్యూఢిల్లీ, జులై 18(రిపబ్లిక్ న్యూస్) :** మద్యం కుంభకోణం కేసులో ముఖ్య నిందితుడు,వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి(ఏ-4)కి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది.ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఆయన లొంగిపోవడానికి సమయం ఇచ్చేందుకూ విముఖత చూపింది.ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించడంతో..న్యాయస్థానం తీర్పును ఆయన ఈ నెల 16న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా,జస్టిస్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు.మిథున్‌రెడ్డి బాధ్యత కలిగిన వ్యక్తి అని.. లోక్‌సభ సభ్యుడని సింఘ్వీ తెలిపారు. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారా అని జస్టిస్ పార్దీవాలా ప్రశ్నించారు. అరెస్టు చేయలేదని, ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశామని సింఘ్వీ బదులిచ్చారు.ఈ కేసులో మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడానికి ఎటువంటి బలమైన కారణాలు లేవన్నారు.మరోసారి జస్టిస్ పార్దీవాలా కలుగజేసుకుని.. ముందస్తు బెయిల్ కోసం మీ వద్ద ఇంకేమైనా బలమైన వాదనలు ఉన్నాయా అని అడిగారు.ఈ సమయంలో రోహత్గీ స్పందిస్తూ.. ఈ కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్రని,ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఆయన వాదనలను కింది కోర్టులు కూడా పరిగణనలోకి తీసుకోలేదన్నారు.ఈ కేసులో మిథున్‌రెడ్డికి ముందున్న మరో ముగ్గురు కీలక నిందితులకు సైతం ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానాలు నిరాకరించాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం..హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి తమకెలాంటి కారణమూ కనిపించడం లేదని ధర్మాసనం స్పష్టంచేసింది. దరిమిలా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్లమెంటు సమావేశాలకు ముందు అరెస్టు చేయాలని చూస్తున్నారని, అందుచేత మిథున్‌రెడ్డి లొంగిపోవడానికి వారం రోజులైనా సమయం ఇవ్వాలని సింఘ్వీ విజ్ఞప్తి చేయగా ధర్మాసనం నిరాకరించింది.మద్యం కేసులో కీలక నిందితుడిగా ఉన్న వైసీపీ రాజంపేట ఎంపీ పి.మిథున్‌రెడ్డి(ఏ-4)ని అరెస్టు చేయడానికి అనుమతి ఇవ్వాలని సిట్ అధికారులు దాఖలు చేసిన వారెంటును ఏసీబీ కోర్టు తిప్పిపంపింది. కేసుకు సంబంధించిన మరికొన్ని డాక్యుమెంట్లను దానికి జత చేయాలని న్యాయాధికారి పి.భాస్కరరావు ఆదేశించారు

## ఇండియా కూటమికి ఆప్ గుడ్ బై
### విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ..

**జులై 18(రిపబ్లిక్ న్యూస్) :** విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) భాగం కాదని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఇండియా కూటమి పార్టీల నేతలు శనివారం సాయంత్రం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ తరుణంలో సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. "ఇండియా కూటమితో మా పొత్తు 2024 లోక్‌సభ ఎన్నికల కోసమే. ఢిల్లీ, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో సొంతంగానే పోటీ చేశాం. బిహార్‌లోనూ ఒంటరిగానే పోటీ చేయబోతున్నాం. పంజాబ్, గుజరాత్‌లో ఉప ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేశాం. ఇండియా కూటమిలో ఆప్ భాగం కాదు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపైనా సంజయ్ సింగ్ విమర్శలు ఎక్కుపెట్టారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించడంలో ఆ పార్టీ పాత్రను ఆయన ప్రశ్నించారు.

## మమత సర్కార్‌లో ఆడకూతుళ్లపై అకృత్యాలు..

(మొదటి పేజి తరువాయి)



హాస్పిటల్ కేసును ప్రస్తావిస్తూ ఆరోపించారు.'ఆ పార్టీ మా, మాటీ, మానుష్ అంటూ మాట్లాడుతుంది. అయితే వాళ్లు పాలిస్తున్న రాష్ట్రంలోని ఆడకూతుళ్లపై జరుగుతున్న ఘటనలు తీవ్ర వేదన కలిగిస్తున్నారు. ఆడకూతుళ్లకు ఆసుపత్రుల్లో కూడా రక్షణ ఉండటం లేదు. మహిళా వైద్యురాలిపై జరిగిన అకృత్యాలు అందరికీ తెలుసు. నిందితులను శిక్షించడానికి బదులు వారికిటీఎంసీ ప్రభుత్వం రక్షణ కల్పిస్తోంది. మరో మహిళపై కూడా కాలేజీలో ఈ తరహా ఘటనే చోటుచేసుకుంది. ఆ ఘటనకు టీఎంసీతో సంబంధాలున్నాయి. టీఎంసీలోని ప్రముఖ నేతలు, మంత్రులు నిందితులపై చర్యలు తీసుకోవడానికి బదులు బాధితులపై విమర్శలకు దిగుతున్నారు' అని మోదీ అన్నారు. దేశంలో చొరబాటుదారుల మార్గం సుగమం చేస్తున్నారని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని మోదీ తప్పుపట్టారు. చొరబాటుదారులకు ఫేక్ డాక్యుమెంట్లు సమకూరుస్తున్నారని, ఇలాంటి వాళ్లతో రాష్ట్ర ఐడెంటికే ముప్పు తలెత్తుతుందని హెచ్చరించారు. బెంగాల్ ప్రతిష్ఠ బీజేపీకి కీలకమని, కానీ టీఎంసీ సొంత ప్రయోజనాల కోసం బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ పశ్చిమబెంగాల్ ఉనికికే ముప్పు తెస్తోందని ఆరోపించారు.

**టీఎంసీ గ్రహణం వీడితేనే..**

వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, టీఎంసీకి ఉద్వాసన చెబితేనే రాష్ట్రంలోని నిజమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. టీఎంసీ గోడ ఎప్పుడైతే కుప్పకూలుతుందో ఆ రోజు నుంచి బెంగాల్‌లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని చెప్పారు. అప్పుడే నిజమైన మార్పు వస్తుందని తెలిపారు. పశ్చిమబెంగాల్‌లోని ప్రస్తుత సమస్యలను గుర్తించి.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలోనే లీడింగ్ ఇండస్ట్రియల్ హబ్‌లలో ఒకటిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని యువతకు ప్రధాని భరోసా ఇచ్చారు.

# బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి జలహారతి ఇచ్చి, బటన్ నొక్కి యస్.ఆర్.బి.సి. కాలువకు నీటిని విడుదల చేసిన

## మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా.రాజశేఖర్ రెడ్డి

**పాములపాడు జూలై 18 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, బానకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుండి (యస్.ఆర్.బి.సి) శ్రీశైలం కుడి గట్టు ప్రధాన కాల్వకు 5000 వేల క్యూసెక్కుల నీటిని రాష్ట్ర రోడ్లు, భవనాల, మౌలిక సదుపాయాలు,పెట్టుబడుల శాఖ ల మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ.రాజశేఖర్ రెడ్డి లు జల హారతి ఇచ్చి, బటన్ నొక్కి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ ప్రతి చెరువులను, కుంటలను నీటితో నింపాలన్నదే సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు సమగ్ర చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొంత మేర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులందరికీ ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.ఇస్కాల గ్రామం దగ్గర ఉన్న



భవనాశి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు నాయకులు ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి,ఎం.జాన్ బాబు, తదితరులు కలిసి వినతి పత్రం, బ్రిడ్జి ఎస్టిమేషన్ కాఫీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో- డి.నాగజ్యోతి, ఆత్మకూరు డిఎస్పి-ఆర్.రామాంజి నాయక్, సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంపీడీవో ఎన్.చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దార్ పఠాన్ బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్- డి.ఖాజాబీ, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మద్దూరు తిమ్మారెడ్డి, జూటూరు నాయిని మధు, పలచాని. మహేశ్వర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ- మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ-రవీంద్ర, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# 22న "దివ్యాంగుల సాధికారత ఫోరం డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సభ కు తప్పకుండా సహకరిస్తా.!

## - టీడీపీ జిల్లా అధ్యక్షులు పి తిక్క రెడ్డి.




**కర్నూలు ప్రతినిధి జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు పట్టణంలో టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్క రెడ్డి ఆయన నివాసంలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బి సి నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు కలిసి ఈ నెల మంగళవారం 22వ తేదీన దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా, సాధికారతే లక్ష్యంగా కర్నూలు జిల్లాలో "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో జరగబోయే దివ్యాంగుల సాధికారత ఫోరం (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. తదుపరి మీడియా ముఖంగా పి. తిక్క రెడ్డి మాట్లాడుతూ అధికారిక రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తప్పకుండా దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధికై, సాధికారత కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు, తప్పకుండా ఈ డిఈఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సభకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సభకు జిల్లాలోని దివ్యాంగులందరూ భారీగా వచ్చి పాల్గొని జయప్రదం కోరారు. డిఈఎఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి నర్సింహులు, ఎం. రామకృష్ణ, ఈ. రాజశేఖర గౌడ్, బి. చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.o

# కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**మంత్రాలయం జూలై 20(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం నియోజకవర్గ కోసిగి మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్రధానంగా ఉన్న సమస్య ప్లే గ్రౌండ్ లేకపోవడం వల్ల విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నామని తెలిపారు అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ హాస్టల్ లో 300 మంది దాకా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని,విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుంది కానీ కోసిగి మండలంలో ఉన్న



కస్తూర్బా గాంధీ హాస్టల్ విద్యార్థులకు ప్రధాన సమస్య ప్లే గ్రౌండ్ అని అన్నారు విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని క్రీడల్లో రాణించేలా జిల్లా కలెక్టర్ స్పందించి కోసిగి కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్లే గ్రౌండ్



ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్లే గ్రౌండ్ కోసం ఉద్యమ కార్యచరణ నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు సంతోష్ రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ ఇంచార్జ్ గారి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం జూలై 19(రిపబ్లిక్ న్యూస్):-** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 8 లక్షల రూపాయల చెక్కును లివర్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కొరకు ముందుగానే 8 లక్షలు రూపాయల చెక్కును అందజేసిన ఇంచార్జ్ ప్రజల సమస్యల పరిష్కారానికి మొదట ప్రాధాన్యత ఇస్తా ఇంచార్జ్ చెట్నహళ్లి గ్రామానికి సంబంధించిన తార్నాద్ మరియు ఐశ్వర్య లా మూడు సంవత్సరాల అబ్బాయి సూర్య ఆదిత్య కు లివర్ ఆపరేషన్ కు ముందుగానే 8 లక్షలరూపాయలను అందించిన నారా చంద్రబాబు నాయుడు గారికి





ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన పేషెంట్ తల్లిదండ్రులు, చిట్నహళ్లి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు.నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్త సమస్యలను పరిష్కరిస్తా నేను నా కుటుంబం నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నాం.పై కార్యక్రమంలో చెట్నీహళ్లి నాగేష్, మల్లేష్,వెంకటరాముడు, గురు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

**కల్లూరు- ప్రతినిధి జులై18(రిపబ్లిక్ న్యూస్):**కల్లూరు అర్బన్ 41వ వార్డు పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను శుక్రవారం పాణ్యం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు పునః ప్రారంభించారని తెలిపారు. పేదవాడి కడుపు నింపేందుకు రుచిగా అన్ని వసతులతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.



# 26,27వ తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి...సాయి

**ఎమ్మిగనూరు::- ప్రతినిధి జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరులో 26,27వ తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాలను జయప్రదం చే యాలనీ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్ పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం కర్నూలు జిల్లా,గూడూరు మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆ ధ్వర్యంలో జిల్లా ప్లీనరీ సమావేశాల కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఉదయ్,జిల్లా కమిటీ సభ్యులు ఖాజావలి మా ట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాలు వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అన్నారు.ఈ నేపథ్యంలో అధ్యయనం పో రాటం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా ప్లీనరీ



సమావేశాలు ఎమ్మిగనూరు పట్ట ణంలో జరుగుతున్నాయని చెప్పారు.ఎస్ ఎఫ్ ఐ ఏర్పడి నేడు విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ,విద్యార్థులకు తోడుగా తోడుగా ఉంటూ,మం చి విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు.దేశంలో ప్రభు త్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం ద్వారా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా ఉందన్నారు.భారత రాజ్యాంగ మౌలిక స్వరూపాలు,లౌకిక ప్రజాస్వామ్య స్వామి ఫెడరల్ స్ఫూర్తిగా లక్ష్యాలను దెబ్బతీస్తే,విద్యా విధానం వల్ల అభివృద్ధి కాకుండా తిరోగమన దిశగా తీసుకెళ్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ స్సు రవాణా సమస్యలు పరిష్కరించాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ రక్షణ గోడ నిర్మించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యతను పాటించే విధంగా చర్యలు తీసుకో వాలి.సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే ప్లీనరీ సమావే శాలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గూడూరు మం డల నాయకులు వేణు,ఇమ్రాన్ పాల్గొన్నారు.

# టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్‌పై వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం

## దాడిని ఖండించిన టిడిపి నేతలు



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 18)** కర్నూలు నగరంలోని 10వ వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని.. దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం తెలుగుదేశం పార్టీ, మంత్రి టి.జి భరత్ వైపే ఉంటానని పేర్కొన్నారు.

అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టిడిపి నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఆఫీస్ పై దాడి జరిగితే దీనికి మంత్రి టి.జి భరత్ బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం సరైంది కాదన్నారు. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు తమపై ఎన్నో దాడులు జరిగాయని.. ఆ సమయంలో తాము ఆ దాడిని వారిపై నెట్టలేదని గుర్తు చేశారు. ప్రశాంతంగా కర్నూలును అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. వీరి కార్యాలయంపై జరిగిన దాడికి మంత్రి టి.జి భరత్‌కు ఏం సంబంధం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రౌడీ రాజకీయాలు మానుకోవాలన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ప్రతినిధి జూలై 18(రిపబ్లిక్ న్యూస్)** అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు..

అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే




స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని




సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు..సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్డీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు..

# దూపాడులో ఇసుక దందా

## అధికారుల మౌనమే అనుమతి!

**కర్నూలు, ప్రతినిధి జూలై 18:(రిపబ్లిక్ న్యూస్)** నగరానికి అతి చేరువలోని దూపాడు గ్రామంలో హంద్రీ నది ఒడ్డున అక్రమ ఇసుక రవాణా బాగా చెలామణి అవుతోంది. నదిలో నుంచి ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ గ్రామస్థులే వాణిజ్యానికి పాల్పడుతున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు మూడువేల రూపాయల వరకు వసూలు చేస్తూ%ొ% తరువాత అవసరానికి అనుసరించి ఏడు వేల నుంచి ఎనిమిది వేల రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.స్థానిక పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు%ొ% ఈ దందాకు చతురంగా కనుగుణిస్తూ మౌనంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా అప్పుడప్పుడు కేవలం పేరు కోసం ఒకటి రెండు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానా వేసి వదిలేస్తూ నడుపుతున్న తంతు కొనసాగుతుండటం గమనార్హం. పై అధికారులకు 'చర్యలు తీసుకుంటున్నాం' అనే హంగు చూపించడానికే ఇది అంటున్నారు గ్రామస్థులు.

ఇది కేవలం దూపాడులోనే కాదు%ొ% హంద్రీ నది తీరంలోని మరిన్ని గ్రామాల్లో ఇలాంటి దందాలు సర్వసాధారణంగా జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిర్మాణ అవసరాలకు మాత్రమే ఇసుకను తరలించుకోవచ్చని ప్రభుత్వం ఆమోదించినా%ొ% ట్రాక్టర్ల ద్వారా రిటైల్ వ్యాపారం చట్టపరంగా నేరం. అయినా స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇటువంటి అక్రమాలు బహిరంగంగానే సాగుతున్నాయి.ఈ మేరకు వీఆర్వో సతీష్‌చంద్రాను "మీడియా" ప్రతినిధి సంప్రదించగా%ొ% "మేము ట్రాక్టర్లు పట్టుకుని జరిమానా వేశాం.కేసులు నమోదయ్యాయి. మొదటిసారి దొరికారు కనుక వదిలేసాం అంటూ సమాధానం




ఇవ్వడం గమనార్హం.ప్రస్తుతం నదిలో నీళ్లు ఉన్నాయి బుకాయిస్తున్నారు. ఇసుక తరలింపు లేదు" అంటూ సమాధానం ఇచ్చారు. అక్రమ ఇసుక తరలిస్తే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్న వాటిని పట్టించుకోవడం లేదు. ధూపాడులో ఉదయం అయితే%ొ% ప్రజల చెబుతున్న వాస్తవాలు వేరే దిశగా స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా అక్రమ ఇసుక తరలింపు పై ఉన్నతాధికారుల దృష్టిపడాల్సిందే.

## సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పారదర్శకంగా పరిష్కరించాలి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారిని మర్యాదపూర్వకంగా కలిసిన 6వ సచివాలయ సిబ్బంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య స్ఫూర్తితో వార్డు సచివాలయంలో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, సచివాలయ పరిధి లో వచ్చే సమస్యలను ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా పరిష్కరించాలని విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లను వెంటనే జారీ చేయాలని రైతులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆదేశించారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ నందిగామ పట్టణంలోని ఎరువుల దుకాణా లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రైతులకు అత్యవసరమైన ఎరువుల లభ్యత, ధరలు, నిల్వలపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అమ్మినా తగిన చర్యలు తీసుకుంటామని, రైతులు యూరియా కొనడానికి వస్తే వేరే ఎరువులు తీసుకుంటే యూరియా ఇస్తామని చెప్పే దుకాణాలపై కూడా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే:రోజు ధరల బోర్డును బహిరంగ ప్రదర్శన చేయాలి, రైతులు నానో యూరియాను వాడేలా అధికారులు, డీలర్లు ప్రోత్సహించాలి అని ఆదేశించారు. ఈ తనిఖీలో నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు నందిగామ తహసీల్దార్ పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు

**- రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోంది - స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్‌లకు యువతే రథసారథులు**

**- ఉద్యోగాలతో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకూ ప్రభుత్వం కృషి**

**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త కింద నైపుణ్య శిక్షణకు పెద్దపీట - విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన క్వాంటమ్ వ్యాలీతో రాష్ట్రంతో పాటు దేశ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. జాబ్‌మేళాలో 35కుపైగా సంస్థలు పాల్గొన్నా యి. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.
ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో ఎస్ఈఈడీఏపీ ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యువతే రథసార థులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా అడుగు లేయాలని సూచించారు. విజయవాడ అంటేనే ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌నకు మారుపేరని, ట్రేడ్ సిటీగా పేరుందని. ఇక్కడి నుంచే ఎంతోమంది ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నా రు. రూ.500తో ఓ చిన్న ఉద్యోగిగా కెరీర్ ప్రారంభించి, స్వయంకృషితో ఎంటర్‌ప్రెన్యూ ర్‌గా, రాజకీయ నేతగా ఎదిగిన శాసనసభ్యులు, గద్దెరామ్మోహన్, ఓ రైతు కుటుంబంలో జన్మించి ఐఏఎస్‌గా ఎదిగిన మన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వంటివారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని సూచించారు. జాబ్ మేళాలో ప్రతిఒక్కరికీ ఉద్యోగం రావాలని కోరుకుంటున్నానని. ఒకవేళ ఏదైనా కారణంతో ఉద్యోగం రాకపోయినా, నిరుత్సాహపడ కుండా కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి కీలక నైపుణ్యాలు పరంగా సరిదిద్దుకొని కొత్త ఉత్సాహంతో తర్వాతి ఇంటర్వ్యూలకు, జాబ్ మేళాలకు హాజరుకావాలని సూచించారు. ఇందుకు తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.

### వైబ్రెంట్ విజయవాడలో ప్రతిభకు కొదవలేదు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

వైబ్రెంట్ విజయవాలో ప్రతిభకు కొదవలేదని. అవకాశాలను అందిపుచ్చుకొని యువత కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి యువతకు ఉద్యోగావకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించింద న్నారు. ఇంతమంచి కార్యక్రమా న్ని ఏర్పాటుచేసిన కేశినేని ఫౌండేషన్‌కు, హాజరైన సంస్థల కు ధన్యవాదాలు తెలియజేస్తు న్నట్లు తెలిపారు. కలెక్టరేట్ లోనూ ఎన్‌టీఆర్ వికాస ద్వారా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నా మని, నిరుద్యోగులు ఎప్పుడైనా ఇక్కడివచ్చి రిజిస్టర్ చేసుకోవ చ్చన్నారు. ప్రతి నియోజకవర్గం లోనూ జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

### అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు

రాష్ట్రంలో అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకొందని, ఈ లక్ష్య సాధనకు వివిధ రకాల పాలసీ లు తీసుకురావడం జరిగిందని శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు అన్నారు. ప్రభుత్వ విధానాలతో రూ. లక్షల కోట్ల పెట్టుబడులతో పెద్దపెద్ద కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నా యన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోనూ ఎప్పటి కప్పుడు జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతోందని, యువత మంచి ఉద్యోగాలు పొందేందుకు జాబ్ మేళాలు మంచి వేదికలని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించనున్నామ ని, యువత వీటిని సద్వినియో గం చేసుకోవాలని శాసనసభ్య లు రామ్మోహన్‌రావు తెలిపారు.
పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.రమేష్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు కళాశాల వేదిక అయినందుకు చాలా ఆనందంగా ఉందని, విద్యార్థులు అకడమిక్ నైపుణ్యాలతో పాటు జాబ్ నైపుణ్యాలు కూడా సముపార్జిం చుకోవాలని. అప్పుడే నచ్చిన కొలువు సొంతమవుతుందని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సీహెచ్ ఉషారాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి సీహెచ్ మధుభూషన్‌రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం కోసం 6.8 ఎకరాల కేటాయింపు హర్షదాయకం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం స్థాపన కోసం 6.8 ఎకరాల భూమిని కేటాయించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నందిగామ శాసనసభ్యురాలు ఏపీ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆర్యవైశ్య సంఘాల తరపున కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘాలతో కలిసి కాకాని నగర్ వారి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహిం చారు ఈ నిర్ణయం ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరించుకునేందుకు ఆయన స్ఫూర్తిని భావితరాలకు చేర్చేందుకు ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. అమరావతిలోని శాఖమూరు పార్కులో 6.8 ఎకరాల భూమిని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్‌కు కేటాయి స్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీని నెరవేర్చినట్లయింది. ఈ స్మృతి వనంలో 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు విగ్రహం,



ల్యాండ్‌స్కేప్ గార్డెన్స్, విద్యా ప్రదర్శనలు, సందర్శకుల సౌకర్యాలను ఏర్పాటు చేయ నున్నారు. ఈ ప్రాజెక్ట్ 2026 మార్చి నాటికి పూర్తి కానుందని అధికారులు తెలిపారు. తంగిరాల సౌమ్య ఈ సందర్భం గా మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్ష ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిన చారిత్రక సంఘటనను గుర్తు చేశారు. "ఆయన త్యాగం తెలుగు జాతి చరిత్రలో ఒక అమరమైన అధ్యాయం. ఈ స్మృతి వనం ఆయన స్ఫూర్తిని రాబోయే తరాలకు చేర్చేందుకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుంది," అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాలు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించాయి.
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి పొంగూరు నారాయణ ఈ భూమి కేటాయింపు పత్రాలను ట్రస్ట్ కు అందజేశారు. ఈ కార్యక్రమం అమరావతి రాజధాని నగరంలో సాంస్కృతి క, చారిత్రక విలువలను ప్రతిబిం బించే దిశగా ఒక ముందడుగు గా భావిస్తున్నారు. తంగిరాల సౌమ్య "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసు కున్న ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంది. అమరావతిని ఒక ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే దిశలో ఈ చర్య ఒక మైలురాయి," అని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘాలతో కలిసి ఈ కృతజ్ఞతలు తెలియజేయడం ద్వారా, సమాజంలోని వివిధ వర్గాల మధ్య సామరస్యాన్ని మరియు ఐక్యతను ప్రోత్సహిం చేందుకు తమ కట్టుబాట్టును సౌమ్య చాటిచెప్పారు. ఈ స్మృతి వనం ఏర్పాటు కేవలం ఒక స్మారకం మాత్రమే కాకుండా, పొట్టి శ్రీరాములు ఆదర్శాలను, త్యాగ నిరతిని యువతకు స్ఫూర్తిగా నిలిపే ఒక సజీవ కేంద్రంగా రూపొందనుందని తెలియజేశారు.

## వర్షాలు, పిడుగుపాటులపై అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో రానున్న రెండు రోజుల పాటు కూడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశ ముందన్న వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చ రికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తతతో వ్యవహరించా లని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ఈదురుగాలులు వీచే అవకాశం కూడా ఉందని, ప్రజలు అప్రమత్తతతో జాగ్రత్తగా ఉండాలని, క్షేత్రస్థాయి అధికారు లు, సిబ్బంది ప్రజలకు అవగాహ న కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వర్షాలు, గాలుల సమయంలో భారీ హోర్డింగులు, చెట్ల కింద, శిథిలా వస్థలో ఉన్న భవనాలు దగ్గర ఉండకూడదన్నారు. పిడుగులు కూడా పడే అవకాశమున్నందు న జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణ, పశునష్టం, పంట నష్టం జరక్కుండా పటిష్టమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఈదురు గాలుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే వెంటనే పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ముందుగానే అవస రమైన సామగ్రిని సిద్ధంగా ఉంచు కోవాలన్నారు. రోడ్లపై నీళ్లు నిలవకుండా అదేవిధంగా ఎక్కడైనా చెట్లు పడిపోతే వెంటనే తొలగించేలా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

## 4వ సచివాలయంలో పి4 సమీక్ష సమావేశం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ విప్ శాసన సభ్యురా లు తంగిరాల సౌమ్య సూచనల తో 4వ సచివాలయం లో నిర్వహించిన పి4 సమీక్ష సమావేశ కార్యక్రమంలో కూటమి నేతలతో కలసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి %P%4 విధానం అంటే ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పట్టణ అభివృద్ధికి బాధ్యత తీసుకునే ప్రజా పాలన పద్ధతి. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ ఆలోచనకు నిదర్శనం " అని అన్నారు. అభివృద్ధి కేవలం ప్రభుత్వ పథకాలతో కాదు, ప్రతి కుటుంబం భాగస్వామ్యం తీసుకోవాలి. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు గ్రామ స్థాయిలో అందుబాటులోకి రావాలన్నదే %P%4 కార్యక్రమం యొక్క లక్ష్యం అనివివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.రామకృష్ణ, కె. లక్ష్మీ నారాయణ, డి.బుజ్జి, సి హెచ్ సురేష్, యు.సాయి చందు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగస్వాములుకండి

**- యువ ఓటర్ల నమోదును ప్రోత్సహించండి**

**- బీఎల్‌వో శిక్షణ తరగతులను పూర్తిచేశాం**

**- డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ఎలాంటి తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో రాజకీయ పక్షాలు అధికారులకు పూర్తి సహకారం అందించాలని, అర్హులైన యువ ఓటర్లు ఓటు హక్కు కోసం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఆర్‌వో లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2026, జనవరి 1 రిఫరెన్స్ తేదీగా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం ఆదేశాలు జారీఅయినందున దీనికి సంబంధించి తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మాట్లాడుతూ ఈసీఐ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఎల్‌వోలకు నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించామని, ఇవి విజయవంతంగా ముగిశాయని తెలిపారు. రాజకీయ పార్టీలు తప్పనిసరిగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని, గుర్తింపు కార్డులు అందజేయాల న్నారు. జిల్లాలో ఏడు నియోజక వర్గాల పరిధిలో 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని. వీటిలో 1,200 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నవి 295 ఉన్నాయని ఈ అంశాలను మరోసారి పరిశీలించి, అనంతరం హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు వివరించారు. మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను బీఎల్‌వోకు తెలియ జేయాలన్నారు. ఓటరు జాబితా లో మార్పులు, ఓటరు కార్డులో ఏవైనా తప్పులు ఉంటే వాటికి సంబంధించి దరఖాస్తుల పరిష్కారానికి సహకరించాల్సిం దిగా కోరారు. జిల్లాలో ఫారం 6, ఫారం 7, ఫారం 8 అర్జీలకు సంబంధించి ప్రస్తుత వివరాలను తెలియజేసి సమాచారాన్ని రాజకీయ పక్షాలకు అందించా రు. దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజకీయ పక్షాల ప్రతినిధుల సందేహాలను డీఆర్‌వో నివృత్తి చేశారు. సమావేశంలో ఎన్నికల సెల్ డిప్యూటీ తహసీల్దార్ ఏఎస్ఆర్ గోపాలరెడ్డి, ఏడుపాటి రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), పి.డేనియల్ (బీఎస్పీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), జి.సురేష్ (ఐఎన్‌సీ), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్‌సీపీ) పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు లేకపోయినా పనులు ఆగవు అని నిరూపిస్తున్న అధికారులు

**సమ్మె సమయంలో సమస్యలు పరిష్కరించి ప్రజలకు అండగా ఉంటున్న అధికారులకు, ఎమ్మెల్యే సౌమ్యకు హ్యాట్సాఫ్ అంటున్న ప్రజలు**






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె కారణంగా ఏర్పడిన తాగునీటి సమస్యను అధిగమిస్తూ ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్న తరుణంలో కీసర పంపింగ్ స్కీం నుంచి ట్యాంకులకు సరఫరా అయ్యే ప్రధాన పైపులైను (లక్ష్మి ప్రసన్న థియేటర్ ఎదురు) లీకేజీ కారణంగా ఎదురైన సమస్యను ప్రభుత్వ విప్ శాసన సభ్యురా లు తంగిరాల సౌమ్య ఆదేశాను సారం ఏ ఈ ఫణి శ్రీనివాస్ నేతృత్వంలో రంగా రావు సహకారంతో ప్రైవేటు కార్మికుల చేత సమస్యను పరిష్కరించే దిశగా కూటమి నేతలతో కలిసి లీకేజీ సమస్యను అధికారులు పరిశీలిస్తున్నారు.

# సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం

### కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ, జులై 18 (రిపబ్లిక్ న్యూస్):** పేద ప్రజల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన తొండంగి మండలంలో స్థానిక శాసనసభ్యురాలు యనమల దివ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆయన కృష్ణాపురం గ్రామంలో నాబార్డ్ నిధులు 3 కోట్ల వ్యయంతో కృష్ణాపురం నుండి ఎల్లయ్యపేట వరకు నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు, అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రైతులకు సబ్సిడీపై డ్రోన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎల్లయ్య పేట గ్రామంలో ఎంపీ లాడ్స్ నిధులు రూ. 40 లక్షలు వ్యయంతో నిర్మించనున్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమల్లో లో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం, పింఛన్లు పెంపు, గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా తదితర పథకాలు అమలు చేయగా, త్వరలోనే ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేస్తామన్నారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిధులు, ఉపాధ హామీ పథకం నిధులతో పాటు ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

**: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి.**

**యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై, సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలి.**

**వార్షిక తనిఖీల్లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**









**మల్లాపూర్:-జులై 18(రిపబ్లిక్ న్యూస్)**
ఈరోజు వార్షిక తనిఖీ లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎస్పి గారు పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ గారు మొక్కలు నాటడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రాములు ,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మల్లాపూర్ ఎస్.ఐ రాజు , ఎస్.ఐ లు అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**హాజరైన రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి -మహిళలు అర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం, దేశం పురోగతి అవుతుంది**







**తాండూరు జూలై 18 (రిపబ్లిక్ న్యూస్)**
మహిళా వికాసంతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని తులసీ గార్డెన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తులు చేస్తు, ఉపాధి పొందుతున్న సంఘాలు పలు స్టాళ్లను ఏర్పాటు చేసారు. ఈ ఉత్పత్తి స్టాళ్లను చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించి వాటి ఉత్పత్తులను, లాభాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం వేదికపై చీఫ్ విప్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహిళా వికాసం తోనే సామాజిక అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గం లో గ్రామీణ పట్టణ ప్రాంతాలకు చెందిన 3593 స్వయం సహాయక సంఘాల మహిళలకు 14 కోట్ల 93 లక్షల 36 వేల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేసిందని అన్నారు. అలాగే లోన్ బీమా కింద ఇటీవల మృతి చెందిన పలువురికి పది లక్షల బీమా చెక్కులను కూడా ప్రభుత్వం అందజేసిందని ఈ సందర్భంగా వారికి అందజేస్తున్నట్లుగా తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మహిళలను చైతన్యవంతులను చేస్తూ శిక్షణ ఇస్తూ ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ఇలాంటి చర్యలు తీసుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు. వడ్డీ లేని రుణాలు వికారాబాద్ జిల్లాలో 112 సంఘాలకు సుమారు 32 కోట్ల రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. పొదుపుగా వారి ఉత్పత్తులను వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు..

అదేవిధంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..

మహిళ శక్తి సంబరాలలో మహిళలకు వడ్డీ రాయితీ కల్పిస్తూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులుగా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అన్నారు తాండూర్ పట్టణంలో 60 మహిళా సంఘాలకు సుమారు 6 కోట్ల రూపాయలను ఇవ్వడం జరిగిందని అన్నారు అదేవిధంగా 887 మహిళా సంఘాలకు రూ 81.36 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు హార్థికంగా అభివృద్ధి చెందుతేనే కు కుటుంభంతో పాటు రాష్ట్రం దేశం కూడా ఉరవగతి సాధిస్తుందని అన్నారు.నూతన పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లు ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీలేని రుణాలు అందిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా అమ్మ ఆదర్శ కమిటీలతో పాఠశాలల అభివృద్ధి, ఏకరూప దుస్తుల పంపిణీని మహిళ సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు. రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

అలాగే వికారాబాద్ జిల్లా మెప్మా జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి సంబరాలను వికారాబాద్ జిల్లా అంతట ఘనంగా నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు వికారాబాద్ తాండూర్, పరిగి, కొడంగలలో ఈ సంబరాలను ఏర్పాటు చేసి సంబరాలను కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు వికారాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 12,615 గ్రూపులకు సుమారు 5503 కోట్ల రూపాయలను అందించినట్లుగా తెలిపారు అదే విధంగా జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు తాండూరు వికారాబాద్ పరిగి , కొండల్ ప్రాంతాలకు 763 గ్రూపులకు 80 కోట్ల రూపాయలను అందించినట్లుగా తెలిపారు. గత రెండు సంవత్సరాలలో వడ్డీరేని రుణాలు కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు జానకీ, జిల్లా పీడీ రవికుమార్, మాజీ కౌన్సిలర్లు, సీనీయర్ నాయకులు, మెప్మా అధికారులు, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీ రేణుక యల్లమ్మ
# ఆషాడ మాష జ్యోతుల మహోత్సవాలు











**అనంతపురం, ప్రతినిధి , జులై 18,(రిపబ్లిక్ న్యూస్ ) :**
నగరంలోని ఉమానగర్ లో శ్రీ రేణుక యల్లమ్మ కలిశాలు, జ్యోతుల మహోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని పచ్చని తోరణాలతో ప్రత్యేక పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ రేణుక యల్లమ్మ ద్వితీయ వార్షిక మహోత్సవాలను ఆలయ కమిటీ ప్రెసిడెంట్ రాగే పరశురాం, కమిటీ సభ్యులు నరసింహ ప్రసన్న, నాగరాజు, తిరుమల శేఖర్, హరినాథ్, కొండన్న, లక్ష్మన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ రేణుక యల్లమ్మ తల్లికి నవజోతుల కలిశాలు 160తో ఊరేగింపు కార్యక్రమం భక్తుల జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.చిన్నపిల్లలు, మహిళలు, ప్రత్యేక వస్త్రాలను ధరించి కోలాట నృత్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యంగా కోలాట పాటలలో చిన్నపిల్లల నృత్యాన్ని తిలకించిన నగర ప్రజలు మంత్ర ముగ్ధులయ్యారు. ఏడు గుర్రాల వెండి రతాన్ని పుష్పగుచ్చాలతో విద్యుత్ అలంకరణ రంగురంగుల పూలమాలలతో రథానికి అందంగా అలంకరించారు. ఏడు గుర్రాల వెండి రథంపై శ్రీ రేణుక యల్లమ్మ తల్లి కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. మూడు సంవత్సరాలకు ఒకసారి ఎల్లమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. మంగళ వాయిద్యాలతో, ఉరుములతో అమ్మవారి మెరవణి ప్రతిధ్వనించింది. యల్లమ్మ తల్లి ఇరువైపులా దివిటీల అలంకరణ భక్తజన సమూహాన్ని ఆకట్టుకుంది. కోలాహలంగా కోలాటాలతో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నగర వీధులలో ఊరేగింపు జరిగింది. నగరవాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి యల్లమ్మ తల్లి కలిశాలు, జ్యోతులు కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో శ్రీ రేణుక యల్లమ్మ మెరవణి మహోత్సవాలు

మెరవణిలో ధర్మవరం, పెద్దవడుగూరు చౌడేశ్వరి జ్యోతుల భజన బృందాలు పాల్గొన్నారు. నవ జ్యోతులు మధ్య శ్రీ రేణుక యల్లమ్మ మెరవణి మహోత్సవం నగర వీధులలో కనుల పండుగగా సాగింది. ఆషాడ మాస బోనాలు ద్వితీయ మహోత్సవాల కార్యక్రమాలు శుక్రవారం తెల్లవారుజామున 5.30 నిమిషములకు గంగపూజతో ప్రారంభమై అనంతరం అమ్మవారికి ఏకాదశ ద్రవ్య అభిషేకము, పుష్పయాగము , లలితా సహస్రనామ పారాయణ స్తోత్రములను నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి మహా మంగళహారతి, తీర్థ ప్రసాదములు వితరణ. సాయంత్రం అమ్మవారికి జరుగు కలశోత్సవమునకు మహిళలు కలిశములు ఎత్తుకొని మెరవణిలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. నగరంలో వేలాదిమంది భక్తులు శ్రీ రేణుక యల్లమ్మ తల్లి మహోత్సవాలలో పాల్గొన్నారు.



# శాకాంబరిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు

### రక్త మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాల్లో శాకంబరి ఉత్సవలు





**తాండూరు, జూలై18, (రిపబ్లిక్ న్యూస్)**
తాండూరు పట్టణంలో ఆషాడ మాసం ని పురస్కరించుకొని పలు అమ్మ వార్లదేవయాలాల్లో శాకాంబరీ మహోత్సవాలను నిర్వహించారు.శుక్రవారం పట్టణంలోని మర్రిచెట్టు కూడలి వద్ద వెలసిన రక్తమైసమ్మ దేవాలయం లోనెహ్రూగంజ్ శ్రీ రేణుకానాగ ఎల్లమ్మ దేవాలయం, వాల్మీకీ నగర్ రేణుకా ఎల్లమ్మ దేవాలయాలలోని అమ్మవార్లను వివిధ కూరగాయలు, ఆకు కూరలతో ముస్తాబు చేశారు. అమ్మవారు కూరగాయలతో అలంకరించడంతో అమ్మవారు శాకాంబరిగా భక్తులకు దర్శనం కలిగించారు రేణుకానాగ ఎల్లమ్మను ఆలయ మహిళ మండలి ఆధ్వర్యంలో అమ్మవారి రకాల కూరగాలతో పాటు ఐదు రకాల పండ్లతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలగే లలిత సహస్రనామ పారా కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయాలలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.





# రసూల్ పూర్ ఆంజనేయ స్వామి దేవాలయం కు వాటర్ ట్యాంకు అందించిన లయన్స్ క్లబ్ తాండూరు







**యాలాల, జూలై 18 (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు కొడంగల్ రోడ్డు మార్గంలో గల రసూల్ పూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ భక్తుల కోసం తాండూరు లయన్స్ క్లబ్ సభ్యులు వాటర్ ట్యాంక్ ను అందించారు. శుక్రవారం తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప, సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయానికి ఈ వాటర్ ట్యాంక్ అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రసూల్ పూర్ దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, ఆలయంలో వారికి మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని భక్తుల కోరిక మేరకు ఈ వాటర్ ట్యాంక్ అందజేయడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజ్, సీనయర్ సభ్యులు సల్లా దామోదర్, ఓంప్రకాష్ సోమాని, బసనప్ప, పసారం బస్వరాజ్, కట్కం వీరేందర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి పూర్ లో ఘనంగా ఆషాఢ బోనాలు

### ఆకట్టుకున్న పోతురాజు విన్యాసాలు,నాయకుల ఆటపాటలు







**తాండూరు జూలై 18 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు పట్టణంలోని సాయిపూర్ లో ఆషాడ మాసం సందర్భంగా శుక్రవారం తాత గుడి సమీపంలోని సాయిపూర్లోని కట్ట మైసమ్మ గ్రామ దేవతల ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. సాయిపూర్ లోని మహిళలు బోనాలతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా తరలివచ్చారు. ఈ బోనాల ఊరేగింపు లో నృత్యాలు పోతురాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. బోనాల ఉత్సవాలలో మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, మాజీ కౌన్సిలర్ సావిత్రమ్మ నర్సింలులు కూతురులతో కలిసి బోనం తో వచ్చారు. అదేవిధంగా మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి కూడా బోనం ఎత్తుకుని వచ్చారు. దేవాలయం చుట్టూ మహిళలతో ప్రదక్షణలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ ఉత్సవాల్లో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, టిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, కాంగ్రెస్ సీనీయర్ నాయకులు బంటు మల్లప్ప, బంటు వేణుగోపాల్, ఇందూరు రాములు, జగదీశ్వర్, సాయిపూర్ పెద్దలు, యువకులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.

## అన్నదానానికి సాయం చేసిన (ఏ పి బి డబ్ల్యూ జె) పి.మీరాహుస్సేన్ ఖాన్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి షాబుఖారి బాబా వారిని దర్శించుకొని, పీఠాధిపతి అల్తాఫ్ బాబా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, బాబా వారు చేస్తున్న అన్నదానానికి చిన్నపాటి చేయుతగా చెక్కును అందజేసిన ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, అసోసియేషన్ అఫ్ ప్రింట్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏ పి బి డబ్ల్యూ జె) వ్యవస్థాపక అధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్. ఈ సందర్భంగా మీరాహుస్సేన్ మాట్లాడుతూ బాబా వారు చేస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం వెలకట్టలేనిదని అన్నారు. ఎంతో మంది అకలి తీర్చడంలో బాబా వారు చేస్తున్న కార్యక్రమం చాలా గొప్పదని కొనిఅడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘ నాయకులు పఠాన్ సైదాఖాన్, ఉపాద్యాయులు షేక్ అదాం షఫీ, షేక్ ఆసిఫ్ అహ్మద్, మొహమ్మద్ నిహాల్ ఖాన్, తౌఫిక్ అహ్మద్, మీరాహుస్సేన్ కుటుంబ సభ్యులు బాబా వారి ఆశీస్సులు పొందారు.

# మదనపల్లి మార్కెట్ యార్డును అభివృద్ధి పథకంపై నడిపిస్తాను- జంగాల శివరాం



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 18**మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా నియమితులైన జనసేన నాయకులు జంగాల శివరామ్ ని తన నివాసంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు... తనకు ఈ పదవి కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు తనపై బాధ్యత పెట్టినందుకు ఎల్లవేళలా నెరవేరుస్తానని ఎటువంటి ఆటంకం కలగకుండా చూస్తానని మార్కెట్ అభివృద్ధి పథకంపై నడపబడుతుందని తెలియజేశారు.మార్కెట్లో రైతులందరికీ అందుబాటులో ఉంటూ ఎల్లవేళలా వారికే కృషి చేస్తానన్నారు.ఆయనతో పాటు జనసేన నాయకులు సురేంద్ర,గోపి,మరియు టీడీపీ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది..

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి4

### :- మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల జూలై 18 (రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జరిగిన మార్గదర్శుల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను త్వరలోనే తెలియజేస్తామన్నారు .. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి 4 (పబ్లిక్, ప్రైవేట్ , పీపుల్స్ , పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని మంత్రి ఫరూక్ అధికారులకు సూచించారు.
పి 4 కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పబ్బతి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం రూపుమాపడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ లో ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు వచ్చి ముఖ్యమంత్రి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , డి ఈ పవన్, ఏ ఈ హిమబిందు పి4సభ్యులు చాబోలు ఇలియాస్, , నంద్యాల, గోస్పాడు ఎంపీడీవోలు, నంద్యాల ఎమ్మార్వో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### కమిటీ సభ్యులను మరిచిన అధికారులు

చంద్రబాబు విజనరీ 2047 %ూ%4 నందు క్రియాశీలకంగా ఉండే కమిటీ మెంబర్లైన తెలుగుదేశం నాయకులు పబ్బతి వేణుగోపాల్ మరియు ఇలియాస్ ఫోటోలను వేదికపై ఉండే బ్యానర్లో పెట్టడం మున్సిపాలిటీ అధికారులు విస్మరించారు.%ూ%4 నందు ముఖ్య పాత్ర పోషించే మార్గదర్శకులు, అధికారులు ,బంగారు కుటుంబాలను సమన్వయం చేసే కమిటీ సభ్యులను అధికారులు ఎలా మర్చిపోయారని సమావేశంలో చర్చనీయాంశంగా మారింది.అధికారులు మరిచారా నేతలు వద్దన్నారా అని సమావేశానికి వచ్చిన మార్గదర్శకులు గుసగుసలాడుకున్నారు. వైసీపీ పార్టీ కి చెందిన మున్సిపల్ చైర్మన్ , ఎమ్మెల్సీ ఇషాక్ ఫోటోలు పెట్టారు కానీ సార్వత్రిక ఎన్నికలలో కష్టపడి పనిచేసిన తెలుగుదేశం నాయకుల ఫోటోలు పెట్టడానికి అధికారులకు ఏ సమస్య వచ్చిందని తెలుగుదేశం కార్యకర్తలు బాహటంగానే మాట్లాడుకుంటున్నారు.

## కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం

# కర్నూలులో ఏర్పాటు చేయాలి -బొజ్జ

**నంద్యాల జూలై 18( రిపబ్లిక్ న్యూస్) :**
తమ పార్టీకి గతంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీ రాయలసీమ సమాజం ఇచ్చిందనీ..గతంలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసి, రాయలసీమను రతనాలసీమగా మార్చి ప్రజల రుణం తీర్చుకుంటాననిముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి స్వాగతిస్తోందనీ, ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా ఇక్కడి ప్రజల జీవనాన్ని అభివృద్ధి దిశగా నడిపే ప్రయత్నంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.
శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా దశరథరామిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.హంద్రీనీవాకు నీటి విడుదల చేసే సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించిన పలు కీలక అంశాలలో ప్రధానంగా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం..రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి లోకేష్ బాబు ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలు చేస్తాం..రాయలసీమలో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడానికి అధికారుల, ప్రజాప్రతినిధుల నుండి సూచనలను ఆహ్వానించారనీ..దీనిని రాయలసీమ ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
రాయలసీమలో 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిలో సుమారుగా 21 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి చట్టపరమైన అనుమతులతో ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, వీటి నుండి



కేవలం 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు లభిస్తోందని తెలిపారు. అంటే రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో కేవలం 8.8% భూభాగానికి మాత్రమే సాగునీరు లభిస్తుంది. అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రాయలసీమలో కనీసం 30 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమికి నీరు లభిస్తే ఈ ప్రాంతం కొంత ఊపిరి తీసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి గారి ఆశయం ప్రకారం ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా ముందుగా నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా పూర్తిగా నీటి హక్కులను వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా పూర్తి నీటి హక్కును వినియోగించుకుంటే సుమారు రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో 23 శాతం భాగానికి సాగునీరు వినియోగించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకం.. రాజ్యాంగము, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ విధానాలను అమలు పరచక విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని దిగువకు తరలించి వెనుకబడిన రాయలసీమ, మహబూబ్ నగర్ జిల్లాలకు తీవ్రమైన సాగునీటి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు రూపుమాపడానికి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా పొందిన సాగునీటి హక్కులను పరిరక్షించడానికి కృష్ణానది యాజమాన్య బోర్డును రాష్ట్ర విభజన చట్టం ఏర్పాటు చేసింది. అటువంటి కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకమైన కర్నూలు జిల్లాలో ఏర్పాటు జరగాలి. విజయవాడ కేంద్రంగా జరిగిన అఖిల పక్ష సమావేశం కూడా కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిన విషయాన్ని బొజ్జా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేసేలాగా రాయలసీమ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని ఒప్పించి, వారు ఆశించిన రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణకు తొలి అడుగు వేయాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు.రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటుకు కూడా ప్రజాప్రతినిధులు కృషిచేయాలని, ఇందులో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, ప్రాజెక్టుల నిర్వహణకు, చెరువుల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణతో పెన్నా నది పునరుజ్జీవనకి మరియు ఆయకట్టు స్థిరీకరణకు కమాండ్ ఏరియా డెవలప్మెంట్ లు చేపట్టడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని బొజ్జా కోరారు.

## కర్నూలు టౌన్ లో ఈవ్ టీజింగ్ కు పాల్పడిన

# 64 మంది ఆకతాయిలకు కౌన్సిలింగ్

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్. -ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు**








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 18)**
కర్నూలు టౌన్ లో మహిళలు, విద్యార్థుల పట్ల ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటివరకు 64 మందికి కౌన్సిలింగ్ చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.
కర్నూల్ డీస్పీ జె. బాబు ప్రసాద్ కర్నూల్ టౌన్ లో సిఐ లు ఓ. మహేశ్వర్ రెడ్డి, విజయలక్ష్మి లు ఆధ్వర్యంలో 11 మఫ్టీ పోలీసు బృందాలతో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను ఏర్పాటు చేశారు.
ఎవరైనా ఆకతాయిలు అసభ్య ప్రవర్తనతో ఈవ్ టీజింగ్ కు పాల్పడినట్లయితే, అట్టి వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ చేస్తున్నారు.
కర్నూలు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్టల్స్, షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్, తదితర పరిసర ప్రాంతాలలో యాంటీ ఈవ్ టీజింగ్ మఫ్టీ పోలీస్ బృందాలు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజర్స్ ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఉమెన్ హాస్టల్స్, కళాశాలలు, పాఠశాలల బాలికల వసతి గృహాలలో విద్యార్థినిలకు అవగాహన చేస్తున్నారు. యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించాలనే లక్ష్యంతో యాంటి ఈవ్ టీజింగ్ బీట్స్ పనిచేస్తున్నాయని తెలిపారు.
ఎక్కడైనా మహిళలకు, విద్యార్థినిలకు సమస్యలు ఉన్నట్లయితే డయల్ 112 కి కాల్ చేసి నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదా మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి %యాూ% యాప్ లేదా శక్తి వాట్సప్ 7993485111 నెంబర్ కి మెసేజ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.
పోలీసుల కౌన్సిలింగ్ చేసిన తర్వాత కూడా మరల ఈవ్ టీజింగ్ లకు పాల్పడినట్లయితే ఆకతాయి విద్యార్థుల పై కేసులు నమోదు అయితే ఉద్యోగ అవకాశాలు కోల్పోతారన్నారు.
ఇళ్ళ వద్ద తల్లిదండ్రులు కూడా విద్యార్థుల ప్రవర్తన పట్ల గమనిస్తూ ఉండాలన్నారు.
కళాశాలలు, పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని ఎవరైనా ఈవ్ టీజింగ్ పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.
కోట్పా యాక్టు ప్రకారం విద్యాసంస్థల వద్ద 100 గజాల దూరంలో టీ షాపులు, పాన్ షాపులు, కిరాణం షాపులలో సిగరెట్లు, కైనీ, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మడం నిషేధమని ఎవరైనా అమ్ముతున్నట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

## కే.బానకచర్ల గ్రామంలో సుపరిపాలనలో -తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య










**పాములపాడు జూలై 18 రిపబ్లిక్ న్యూస్:-**
మండలంలోని, కే.బానకచర్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న న ం వ రి పా ల న లో - తొ లి అ డ ు గ ు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై- కే.సురేష్ బాబు, వేంపెంట కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీను , రత్నమయ్య, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్-వీరం. ప్రసాద రెడ్డి, పగిద్యాల మండల కన్వీనర్ పలచాని.మహేశ్వర్ రెడ్డి, హరికృష్ణ, సోమని నాయక్, అబ్రహం, స్వాములు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ-మద్దిలేటి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ - రవీంద్ర, గ్రామ, మండల నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 18 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా, చందర్లపాడు మండలం కొత్తపాలెం, పొక్కునూరు గ్రామాలలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సర్పంచ్, స్థానిక కూటమి నాయకులు, మండల నేతలు గ్రామ ప్రజలతో కలిసి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆమె, గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర పురోగతికి తీసుకున్న చర్యల గురించి వివరించారు. గ్రామాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. గత ఏడాదిలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడమే కాకుండా, రాష్ట్ర ఆర్థిక స్థితిని బలోపేతం చేసే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నాము," అని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, పరిశ్రమల ఆకర్షణ మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం సాధించిన పురోగతిని ఆమె వివరించారు. ముఖ్యంగా, మహిళల కోసం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచా యని ఆమె తెలిపారు. అంతే కాకుండా, "గత ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైంది. కానీ, మా కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను చేరవేస్తూ, పారదర్శ క పాలనను అందిస్తోంది," అని ఆమె గత రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక కూటమి నాయకులు మండల నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు గ్రామస్థాయిలో కృషి చేస్తున్నా మని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు ఎమ్మెల్యే సౌమ్యని సన్మానించి, స్థానిక సమస్యలను పరిష్కరించేందు కు తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా, కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందించిన సుపరిపాలన అభివృద్ధి ఫలితాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేయ దం జరిగింది. తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా, "ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే మా లక్ష్యం. మీ అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుతాం," అని ఉద్ఘాటించారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై

**రామసముద్రం( రిపబ్లిక్ న్యూస్) జులై 18**



రామసముద్రం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం ఎస్సై రమేశ్ బాబు తమ సిబ్బంది తో డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.మద్యం తాగుతూ వాహనం నడుపుతున్న ఒక్కరికి రూ. 10,000 జరిమానాతో పాటు కేసు నమోదు చేశారు.మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందని వాహనదారులను ఎస్సై హెచ్చరించారు. అలాగే సరైన పత్రాలు లేని 30 వాహనాలకు జరిమానా విధించారు. వాహనం నడిపేటప్పుడు సరైన పత్రాలు పెట్టుకొని హెల్మెట్ ధరించే వాహనం నడపాలన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలియజేశారు.

## మైనార్టీ గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**చిత్తూరు టౌన్ 18 జులై (రిపబ్లిక్ న్యూస్ ) :**



చిత్తూరు మురకంబట్టులోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో 5వ నుంచి 8వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి చిన్నారెడ్డి శుక్రవారం తెలిపారు. గురుకుల పాఠశాలలో చేరడానికి ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదన్నారు. ఉచిత వసతి, భోజనం, యూనిఫామ్, పుస్తకాలు, వైద్య సౌకర్యం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8712625058 ఫోన్ నంబర్లో సంప్రదించాలని చిన్నారెడ్డి కోరారు.

## కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి కోర్టులో గంగమ్మ....

### రాహుకాలంలో పూజలు కోర్టులో గంగమ్మ ప్రత్యేకత...



**మదనపల్లి (రిపబ్లిక్ న్యూస్) జులై 18**కోర్టులో గంగమ్మను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించిన వైసీపీ ఇన్ చార్జ్ నిస్సార్ అహమ్మద్..కోరిన భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కోర్టులో గంగమ్మ ప్రసిద్ధి కెక్కిందని,నిత్యం భక్తుల పూజలు అందుకునే గంగమ్మకు ప్రతి శుక్రవారం,మంగళవారం రాహుకాలంలో దీపాలు వెలిగించడం ప్రత్యేకత అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.కోరిన భక్తుల కొంగు బంగారంగా ఖ్యాతి గాంచిన కోర్టులో గంగమ్మను శుక్రవారం నిస్సార్ అహమ్మద్,వైసిపి నాయకులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ పాల్గొని అన్నదానం చేసారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం గంగమ్మ ఆలయం వెలసిందని,మదనపల్లె పట్టణ ప్రజానీకం గంగమ్మకు నిత్యం పూజలు చేసి భక్తి శ్రద్ధలతో కొలుస్తారని తెలిపారు.మదనపల్లె పట్టణం,రూరల్ మండలంలోని ప్రజలు ఏదైనా శుభకార్యాలు తలపెట్టిన సమయంలో కోర్టులో గంగమ్మను దర్శించుకుని వెళ్తే ఆ పని కోరిన విధంగా జరుగుతుందని ఇక్కడి ప్రజల నమ్మకం, అనారోగ్యంతో బాధపడుతున్న ఇక్కడ పూజలు చేస్తే అన్ని బాధలు తగ్గి సంతోషంగా వుంటారనే నమ్మకం ఈ ప్రాంత ప్రజలలో వుందని అన్నారు.కోర్టులో గంగమ్మకు ప్రతి మంగళవారం,శుక్రవారం రాహుకాలంలో నిమ్మకాయ మీద నేతి దీపాలు వెలిగిస్తారని,తద్వారా సర్వ అరిష్టాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు.కోర్టులో గంగమ్మను దర్శించుకోవడానికి మదనపల్లె ప్రాంతానికి చెందిన వారు మాత్రమే కాకుండా తంబళ్లపల్లె, పీలేరు, పుంగనూరు, రాయచోటి, కదిరి నియోజకవర్గాల నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి, శ్రీనివాసపురం, ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు అడ్వకేట్ వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్,మహేష్,మల్లికార్జున రెడ్డి,శారదా రెడ్డి,రాష్ట్ర %యాూ% ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,నారాయణ రెడ్డి,చరణ్,శ్రీకాంత్,మహేశ్వర రెడ్డి,వినీతా బాయి,రోలింగ్ మల్లిక,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు...

# సేవలకు గుర్తింపుగా సర్పంచ్ జయపాల్ కు సన్మానం... :ఎస్ డి పి ఐ



**వెలుగోడు జులై 18 రిపబ్లిక్ న్యూస్:** వెలుగోడు పట్టణ అభివృద్ధికి సేవలందిస్తున్న సర్పంచ్ వేల్పుల జయపాల్ కు శుక్రవారం నాడు వెలుగోడు మండల ఎస్ డి పి ఐ శ్రీశైలం నియోజకవర్గం అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ ఆదేశాలతో శ్రీశైలం నియోజకవర్గం కమిటీ సభ్యుడు హాఫీజ్ షఫీ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ డి పి ఐ నాయకులు హుస్సేన్ భాష పజులుల్ల మాట్లాడుతూ గతంలో అడుగుల వద్ద అన్న కాలువకు కల్వర్టు నిర్మించాలని తాము సర్పంచ్ కు వినతిపత్రం సమర్పించామన్నారు. అందులో భాగంగానే సర్పంచ్ వేల్పుల జైపాల్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలన్నారు. కల్వర్టు నిర్మాణం తో పాటు సిరాజుల్ ఉలూమ్ మదరసా నుండి మర్కస్ మసీదు వరకు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేశారన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ శాశ్వత ఆదాయం కోసం సచివాలయం 2 దగ్గర రూములను నిర్మించడం హర్షించదగ్గ విషయం అన్నారు . జిల్లాలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుతో పాటు ఉత్తమ గ్రామ సర్పంచ్ అవార్డులు రావడం వెలుగోడు పట్టణ వాసులకు గర్వకారణము ఉన్నారు. రాబోవు కాలంలో సర్పంచ్ గా వెలుగోడు గ్రామపంచాయతీ కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని తాము ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాష, షాహిన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా చక్రపాణి రెడ్డి బీసీ పక్షపాతి...

**-శివ శంకర్ నాయుడు.**

**-వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బోగోలు .**

**-వరుసగా మూడోసారి రాష్ట్ర కమిటీ కి ఎన్నిక.**



**వెలుగోడు జూలై 18 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు మండల పరిధిలోని మోత్కూరు గ్రామవాసి బోగోలు శివశంకర్ నాయుడు కి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అనుబంధ కార్యవర్గంలో వైయస్సార్ సిపి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరసగా మూడోసారి చోటు దక్కింది. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహాయ సహకారాలతో తనను వరుసగా మూడోసారి బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడానికి సహాయసహకారం అందించారన్నారు. తనపై నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించినందుకు ఆయనకు రుణపడి ఉంటా అన్నారు. తాను నియోజకవర్గంలోని 139 బీసీ కులాలను ఏకతాటిపై తీసుకువచ్చి వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి, రాబోవు ఎన్నికల్లో శిల్పా చక్రపాణి రెడ్డి ఎన్నికలకు తన శక్తివంతం లేకుండా కృషి చేస్తామన్నారు. తమ నాయకుడు శిల్ప బీసీ పక్షపాతి కావడంతోనే నేడు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అనుబంధ పదవుల్లో శ్రీశైలం నియోజకవర్గం నుండి ఆరు మందికి(శివ శంకర్ నాయుడు , సి .లాలు స్వామి, ఎం.బాలస్వామి, కే పుల్లయ్య యాదవ్, మునీర్ భాష , బి.నసుర్ల ఖాన్) స్థానం లభించేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. తన ఎన్నికకు సహకరించిన వైఎస్ఆర్సిపి మండల నాయకులకు, కార్యకర్తలకు, బందు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాబుఘరూటీ మోసం గ్యారంటీ





**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 18)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు చేసిన మోసాలు తెలుస్తాయి,వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓర్వకల్లు మండల పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి అధ్యక్షతన బాబుఘురూటీ, మోసం గ్యారంటీ, ఓర్వకల్లు తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ ముందర సూపర్ సిక్స్ పథకాలు అని ప్రజలను మోసం చేశారు, 2024లో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లి మేము అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలు అందిస్తామని చెప్పడం జరిగింది, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు, ఆడబిడ్డ నిధి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు ఇస్తామని ప్రజలను మోసం చేశారు, దాంతోపాటు దీపం పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సంవత్సరం దాటిన కూడా మూడో సిలిండర్లు ఇవ్వలేదని పరిస్థితుల్లో ఉన్నారు, చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలతోపాటు సూపర్ సిక్స్ పథకాలు కూడా ఇస్తామని చెప్పి ఈ రాష్ట్ర ప్రజలందరినీ కూడా మోసం చేయడం జరిగింది, మేము అధికారంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్లు ఇంకో పార్టీ వాలు అని బేధాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది, పేద ప్రజలను అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు, మళ్లీ మేము అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులందరినీ కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, బాబుఘరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎలక్షన్లలోప్రజలకు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నమ్మే మోసపోయారని తెలియజేయాలన్నారు ఇందుకోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు, జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ హెూదాల్లో ఉన్న పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్

**సైబర్ క్రైమ్ రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన**



**నంద్యాల క్రైం, జులై 18, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు. అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. గ్రామ, పట్టణ శివారు ప్రాంతాలలో నేరాలు జరిగే ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్లు వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. అత్యాశ, మోసపూరిత లింకులపై ఉండాలని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా స్వీయ నియంత్రణ పాటించాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవలసినని తెలియజేశారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో, వార్డులలో పోలీస్ అధికారులు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పించడంతోపాటు మహిళలు చిన్నారులపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,శక్తి యాప్ మీ మొబైల్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం పొందవచ్చునని శక్తి యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి-4

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో.. చెంచు గిరిజనులకు గృహోపకరణాలు పంపిణీ**

**పేదరికంపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను ఆదుకోవాలి -మహిళలు కుటుంబ సంపాదనపై దృష్టి పెట్టాలి**

**చెంచుగూడెంలో ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



గృహప్రకరణాల వస్తువులు పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ



అధికారులతో జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా

**బండిఆత్మకూరు, జులై 18, (రిపబ్లిక్ న్యూస్): -**
ప్రభుత్వం పేదరికాన్ని రూపుమాపేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా పి-4, కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం బండిఆత్మకూరు మండలంలో జిల్లా కలెక్టర్ దత్తత తీసుకున్న నెమళ్ళకుంట గూడెంలో బంగారు కుటుంబాలకు రెడ్ క్రాస్, ఐటిడిఏ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి గృహొపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4, కార్యక్రమాన్ని నంద్యాల జిల్లాలో వందశాతం విజయవంతం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. రాబోయే రోజులలో పేదరికపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని ధనవంతులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని చెంచుగూడెంలోని ప్రతి మహిళ తమ కుటుంబం చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూసి కుటుంబ సంపాదనపై దృష్టి సారించాలనీ జిల్లా కలెక్టర్ సూచించారు. రెడ్ క్రాస్ సొసైటీ చెంచుగూడెం గ్రామస్తులకు గృహపకరణాలు అందించడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నెమళ్లకుంట గూడెంలో దాదాపు 60 కుటుంబాలకు గృహోపకరణాల వస్తువులు, దోమతెరలు, దుప్పట్లు, తార్పలీన్లు పంపిణీ చేయడం జరిగింది. చెంచుగూడెం గ్రామస్తులు ఏమి కావాలో తమకు తెలియజేసినట్లయితే వీలైనంత వరకు అవి ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని ఆమె హామీ ఇచ్చారు. రెడ్ క్రాస్ సహకారంతో వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి చెంచుగూడెం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి,తహసిల్దార్, ఎంపీడీవో, శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కే.వెంకట శివప్రసాద్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లు, సిడిపిఓ,తదితరులు పాల్గొన్నారు.

# ఛాత్రాలయ బాలికలకు పుస్తకాలు, నిత్యావసర సరుకులు పంపిణీ.




చాత్రాలయ బాలికలతో లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల జూలై 18 (రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సభ్యుడు కశేట్టి చంద్రశేఖర్ కుమార్తె కశేట్టి తన్మయి జన్మదినోత్సవ సందర్భంగా కశేట్టి చారిటబుల్ ట్రస్ట్ తరఫున మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో,ఇరవై వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన్మయి తనతోపాటు ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకోబోతున్న బాలికలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు,లయన్స్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తన్మయి గత పది సంవత్సరాలుగా తన జన్మదినోత్సవం సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను, నిత్యావసర వస్తువులు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. పుట్టినరోజు సందర్భంగా యువత వేడుకల కోసం అధిక ధనం వ్యయం చేయడం కన్నా ఆ రోజున అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కశేట్టి చంద్రశేఖర్,తన్మయి మాట్లాడుతూ పుట్టినరోజు నాడు సేవా కార్యక్రమాలు చేయడం మనసుకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.
ఈ సందర్భంగా గిరిజన బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ పీ.వీ. సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్,ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి చంద్రశేఖర్, శ్రీకాంత్, చంద్రమోహన్,సిరిగిరి రమేష్, రామయ్య,ఛాత్రాలయ నిర్వహకులు మోక్షేశ్వరుడు, బాలికలు పాల్గొన్నారు.

# జిల్లా ఆడిట్ కార్యాలయంలో కమిషన్ రాయుడు

**జిల్లా ఆడిట్ అధికారి దెబ్బకు బెంబేలెత్తుతున్న కాంట్రాక్టర్**

**కార్యాలయానికి కమిషన్ కోసం మాత్రమే వస్తున్నాడు అంటూ ఆరోపణలు**







**నంద్యాల జూలై 18( రిపబ్లిక్ న్యూస్):.**
రాష్ట్ర అభివృద్ధికోసం కోట్లాది రూపాయలతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు అధికారులు అడిగే లంచాలకు భయ పడుతున్నారు. జిల్లా ఆడిట్ కార్యాలయంలో ప్రతి బిల్లుకు కమిషన్ అంటున్న కమిషన్ రాయుడుతో కాంట్రాక్టర్లు బెంబేలెత్తుతున్నారు .పనులుచేసి ఏళ్లు గడుస్తున్న చేసిన పనుల బిల్లులు ఎక్కించడానికి అధికారులు ఎక్కువ మొత్తంలో లంచాలు అడగడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. పైపెచ్చు ఖర్చులు పెరిగిపోయాయి, అధికారులకు కూడా ఇవ్వాలంటూ చెప్పుకోవడం విశేషం.కొన్నెలుగా గుట్టుగా సాగిన జిల్లా ఆడిట్ కార్యాలయంలో జరుగుతున్న లంచావతారం బయటపడింది.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు రోడ్ల కాంట్రాక్ట్ పనులు చేశారు.ఏడాది గడుస్తున్న బిల్లులు ఎక్కించడం అటు మున్సిపల్ అధికారులు,ఇటు జిల్లా అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ వచ్చారు.పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి ఒక వైపు,వడ్డీలకు ఇచ్చినవారు వత్తిడి చేయడంతో విసుగెత్తిపోయారూ.మున్సిపల్ కాంట్రాక్టర్లు మూకుమ్మడిగా జిల్లా ఆడిట్ కార్యాలయము కు చేరుకున్నారు.అప్పటికి దాదాపు 80 బిల్లులు అడిట్ కార్యాలయంకు వచ్చాయి.వీటిలో తక్కువ గా ఉన్నవాటీని ఎక్కించి,లక్షా,రెండు లక్షలు ఉన్న వాటిని ఎక్కించకపోవడంతో అసహనం చెంది కార్యాలయంలో సంబంధిత అధికారితో పెద్ద మొత్తంలో ఉన్న బిల్లులు ఎందుకు ఎక్కించలేదని కాసేపు వాగ్వివాదం చేశారు.అటు మున్సిపల్ అధికారులు,ఇటు జిల్లా అధికారులు ఫోన్లో మా తపు లేదు,మా తప్పు లేదు అని ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారు.ఒకరేమో ఆన్లైన్ లో పంపించామని ఒకరు,ఒకరు పంపించిన ఓపెన్ కాలేదని సమాధానాలు ఇచ్చుకోవడం వారివంతైంది.ఈ నేపథ్యంలోనే కొందరు కాంట్రాక్టర్లు గతంలో అర పర్సెంట్ ఇస్తుంటే తీసుకొని పనిచేస్తూ ఇప్పుడు 5 శాతం మీరు అడిగింది ఇవ్వలేదని బిల్లులు ఎక్కించడంలేదని ఆరోపణలు చేయడంతో జిల్లా ఆడిట్ అధికారుల గుట్టుగా నడిచే లంచావతారం బయటపడింది.ఈ విషయం మీడియా కు చెప్పాలని అడిగినా అటు కాంట్రాక్టర్లు,ఇటు అధికారులు మౌనంగా ఉన్నారు.మీడియా అక్కడికి చేరుకోవడంతో కాంట్రాక్టర్లు అక్కడినుంచి వెళ్లిపోయారు. ఈ జిల్లా అధికారి కమిషన్ కోసం మాత్రమే ఆడిట్ కార్యాలయానికి అప్పుడప్పుడు వచ్చి పోతుంటాడని సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. కొందరు కాంట్రాక్టర్లు కమిషన్ రాయుడు పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయాలని తెలుగుదేశం నాయకులతో సంప్రదిస్తున్నట్లు సమాచారం.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై19రిపబ్లిక్ న్యూస్**

నారాయణాఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ మండల పరిధిలోని మండల మహిళ సమాఖ్య వేదికలో ఈరోజు మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులు మొత్తం 40 చెక్కులను లబ్ధిదారులకు అందించిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు ??కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి నేటి వరకు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిచమని ??గత బి ఆర్ యస్ ప్రభుత్వం రాష్టాన్ని మొత్తం ఆర్ధిక విధ్వంసాన్ని సృష్టించి రాష్ట్ర ఖజానా మొత్తం కాళీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వనికి అప్ప జెప్పి పోయారు వాళ్ళు చేసిన అప్పులు తీర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో ఇస్తా అన్న హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తున్నాం అని ఎమ్మెల్యే గారు అన్నారు ?? పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మరియు ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నాన్యమైన సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో సాహయం అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు ?? తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయల డబ్బులను రైతుల ఖాతాలలో ఎకరాకు 6000 చొప్పున వేయడం జరిగిందని అలాగే రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు?? కావున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గారు కార్యకర్తలకు సూచించారు?? రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు ప్రథమ స్థానం అందిస్తామని మమ్మల్ని అయితే ఎలా మా కోసం కష్టపడి గెలిపించారు మీకోసం మేము కూడా ప్రతి కార్యకర్తను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ



**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంజగన్నాథ్ పుర్ గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అత్రంసచిన్ రాజ్, పెందూర్ మారుతి, పెందూర్ వనిత, పరచా శంకర్ . పంచాయతీ కార్యదర్శి కారోబార్ రమ్య,ఉపాధి హామీ మెట్ పంద్రం రాజేష్, గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు పంపిణి



**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోసరి మహేష్ చెట్లపల్లి రాజు కెల్లెటి స్వాతి కొండవేని లక్ష్మి బద్ది శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి బాణావత్ తిరుమల్ కారోబార్ మహిపాల్. ఉపాధి హామీ మెట్ లావణ్య గ్రామపంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అమ్మవారికి బోనం సమర్పించిన జువ్వాడి నర్సింగరావు.



**మెట్టుపల్లి:- జులై 18(రిపబ్లిక్ న్యూస్)**

మెట్ పల్లి పట్టణంలో గల మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బోనాన్ని సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి కృపా కటాక్షాల వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో పిల్లాపాపలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**రాయికల్. జూలై 18**
**( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో ఇందిరమ్మ మంజూరు పత్రాలు మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి స్వర్ణ. మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సోమ వెంకటేష్. దుంపల నర్సారెడ్డి. దుమ్మటి లావణ్య. గాజం కళ్యాణి. మరియు ఇందిరమ్మ లబ్ధిదారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టు యూనియన్ అధ్యక్షునికి జనసేన పార్టీ సన్మానం



**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్)** జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్ధన్ గారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా శాఖ (TUWJ )TJU జగిత్యాల కొత్తగా నియమితులైన జర్నలిస్ట్ ల కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలిపి కార్య వర్గాన్ని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం లో జనసేన పార్టీ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు బొల్లి రాము ప్రధాన కార్యదర్శి పత్తి అజిత్ కృష్ణ రాయకల్ మండల కమిటీ ప్రధాన కార్య దర్శి బత్తిని బాబు మరియు జనసైనికులు బెక్కం ప్రవీణ్ నరేష్ మరియు పత్తి రంజిత్ గార్లు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్ మరియు ఒక ట్రాక్టర్ పై కేసు నమోదు





**ఇబ్రహీంపట్నం:- జులై 18(రిపబ్లిక్ న్యూస్ )**తేదీ:17.07.2025 రోజున వర్షకొండ గ్రామ శివారులోని వాగులో నుండి అక్రమంగా ఇసుకను సేకరించి టిప్పర్ B.No TS 12 UB 4660 అను దానిలో అక్రమంగా వర్ష కొండ నుండి ఇబ్రహీంపట్నం వైపు తరలిస్తుండగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ రేవంత్ రెడ్డి అట్టి టిప్పర్ ని ఉదయం 06:00గం.ల సమయంలో పట్టుకున్నామని ఫిర్యాదు ఇవ్వగా అట్టి టిప్పర్ యజమాని అయిన దండ్ల బాజాన్న s/o పెద్దబాజన్న %r/o% కోజన్ కొత్తూరు అను అతనిపై కేసు నమోదు చేయనైనది. మరియు అదే విధంగా తేదీ 17.7 2025 రోజున ఉదయం అందాల 10 గంటల సమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పాత దామరాజు పల్లి గోదావరి నది నుండి ఇబ్రహీంపట్నం వైపు ట్రాక్టర్ B.No.TS 18 T 1268 అను దానిలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ పట్టుకొని ఫిర్యాదు ఇవ్వగా ట్రాక్టర్ డ్రైవర్ అయిన మొగిలిపేట గ్రామానికి చెందిన పూజారి సాయిలు %s/o% పోశయ్య మరియు అట్టి ట్రాక్టర్ యజమాని అయిన పూజారి సాయిలు %s/o% లక్ష్మయ్య అను వారిపై కేసు నమోదు చేయనైనది.

## రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించిన జువ్వాడి నరసింగారావు...




**మెట్టుపల్లి:-(రిపబ్లిక్ న్యూస్)**

మెట్టుపల్లి మినీ స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీల కొరకు జగిత్యాల జిల్లా స్థాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న పోటీలను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా పోటీలను ప్రారంభించినారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రతిష్ట పెంచేది క్రీడాకారులను క్రీడల వల్ల దేశం పేరు గ్రామం పేరు తల్లిదండ్రుల ప్రతిష్ట పెరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడాకారులుగా రాణించడానికి తల్లీ తండ్రుల ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. మానసిక పరిప కృత బావో ద్వేగా స్థిరత్వం పై క్రీడల వల్లే సాధ్యం విద్యార్థినీ విద్యార్థులు చదువులో మానసిక ఒత్తిడి సమస్యను జయించాలంటే అది కేవలం క్రీడలతోటే సాధ్యం అవుతుందని యువతి యువకులు నిరంతరం క్రీడలపై దృష్టి సారించాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని గెలుపు ఓటములతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లల్ని పోటీ వాతావరణం లో పరీక్షల్లో మార్కులని ప్రతిభకు కోలమానంగా భావించడం తమ పిల్లల్ని ఇతరులతో పోల్చుకోవడం వలన పలు కారణాలతో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని చిన్న చిన్న సమస్యలకు ఎదురుకోలేకపోతున్నారని ఇప్పటికైనా తల్లిదండ్రులు చదువుతోపాటు ఆటలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఈ పోటీల్లో 980 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వచ్చే నెల 3/4 ఆగస్టు నెలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో మన జగిత్యాల జిల్లా టీం 40 మంది బాలబాలికలు పాల్గొంటారని తెలిపారు 100 మీటర్లు రన్నింగ్ 200 మీటర్ల 5000 వాక్ మీటర్స్ మరియు లాంగ్ జంపు ష్పాట్ పూట్ బాలబాలికలు యువతీ యువకులకు100 మీటర్ల పరుగు పందెం మరియు 400 మీటర్ల పరుగు పందెం ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు %వీ% కార్తీక్,%వీ% ప్రశాంత్ ,వేణు అథ్లెటిక్ సంఘం ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్,ఈ అంజయ్య, ఆల్ రౌండ్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జెట్టిలింగం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘనంగా సన్మానం





**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లాలో జరిగిన స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నికలలో అఖండ విజయం సాధించిన రాయికల్ పట్టణానికి చెందిన మూగల మారుతి గారికి భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి సాలువా తో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి మాట్లాడుతూ స్వర్ణకారులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, స్వర్ణకారుల సమస్యలను ఎప్పటికప్పుడు గౌరవ ఎంపీ గారి దృష్టికి తీసుకు వెళ్తామని వారికి నిత్యం అండగా ఉంటామని అన్నారు అనంతరం వారికి స్వీట్లు తినిపించి రాయికల్ పట్టణ శాఖ తరపున వారికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాయికల్ పట్టణ ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కూనారపు భూమేష్, బన్న సంజీవ్, సుంటి గీకర్ రామన్న, బోడుగం శ్రీకాంత్ రెడ్డి, సామల సతీష్, తోకల శంకర్, సింగని సతీష్, గాజెంగి అశోక్, జోగా గంగరాజం ,తోగిటి గోపి, మండలోజి రవి, వెగ్యరపు రమేష్, లింగంపల్లి రాజేష్,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ

**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్**



జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపాలిటీ లోని 09వ వార్డుల అర్హులైన ప్రతి ఒక్కరికి మాజీమంత్రివర్యులు జీవన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల మరియు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ విజయ్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ , బత్తిని చిన్న భూమయ్య, బత్తిని నాగరాజు,కసావేని రాజేష్,వార్డ్ నాయకులు, వార్డ్ ఆఫీసర్ విజయ్ గారు మరియు లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ



**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్**జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపాలిటీ లోని 10వ వార్డుల అర్హులైన ప్రతి ఒక్కరికి మాజీమంత్రివర్యులు జీవన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల మరియు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ %వీణ% రజక్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ , మచ్చ శేఖర్ ,బాపురపు నర్సయ్య, బాపురపు రాజీవ్, బొద్దుల శివ కుమార్, వార్డ్ నాయకులు, వార్డ్ ఆఫీసర్ %వీణ% రజక్ గారు మరియు లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ



**రాయికల్. జూలై 18.( రిపబ్లిక్ న్యూస్**జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపాలిటీ లోని 08వ వార్డుల అర్హులైన ప్రతి ఒక్కరికి మాజీమంత్రివర్యులు జీవన్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల మరియు మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ సల్మాన్ ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ , కడకుంట్ల నరేష్, కడకుంట్ల వర్షిని,వార్డ్ నాయకులు, వార్డ్ ఆఫీసర్ సల్మాన్ గారు మరియు లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేసీఆర్ పంపిన చెక్కును బీఆర్ఎస్ కార్యకర్తకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే మరియు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే..

**కోరుట్ల:- ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్)**



చొప్పదండి నియోజవర్గం మల్యాల మండలం రాంపూర్ గ్రామానికి చెందిన క్యాతం శ్యామ్ సుందర్ రెడ్డి అనే ఉద్యమకారుడు, బీఆర్ఎస్ కార్యకర్తకు మెదడులో రక్తం గడ్డ కట్టిందని కెసిఆర్ దృష్టికి వెళ్ళింది...
ఆయనే స్వయంగా శ్యామ్ సుందర్ రెడ్డి క్యాతంకు ఫోన్ చేసి ధైర్యం చెప్పి, కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ ద్వారా యశోదా హాస్పిటల్ లో వైద్యం చేయించారు...వైద్యం అనంతరం ఖర్చుల కోసం కూడా కేసీఆర్ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ గారి ద్వారా చెక్కు పంపగా ఈ రోజు రాంపూర్ గ్రామనికి వెళ్లి బాధిత కుటుంబానికి చెక్కును అందించారు..

## చిత్తూరు కలెక్టరేట్ వద్ద ప్రమాదకరంగా ఇనుప గ్రిల్

**చిత్తూర్ జిల్లా ప్రతినిధి18 జులై ( రిపబ్లిక్ న్యూస్**



చిత్తూరు కలెక్టరేట్ ఎదుట ప్రధాన గేటు వద్ద ఏర్పాటు చేసిన ఐరన్ గ్రిల్ ప్రమాదకరంగా ఉన్నట్లు పలువురు వాపోతున్నారు, పాదచారుల కాళ్లు గ్రిల్లో ఇరుక్కొని గాయాల పాలైన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. అడుగున నిలువ ఉన్న వర్షపు నీరు సైతం దుర్వాసన వస్తుందన్నారు. అధికారులు స్పందించి వృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.